కర్నూలు | నంద్యాల
వార్త
24 సెప్టెంబర్ , 2023 ఆదివారం పేజీలు 4

పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు

: జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ప్రకటన



కర్నూలు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.జి సృజన పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఇతర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం 2,184 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటికి అదనంగా 2 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు.. 112 పోలింగ్ స్టేషన్లకు లొకేషన్ మార్పుకు, 336 పోలింగ్ స్టేషన్ లకు పేరు మార్పుకు ప్రతిపాదనలు చేశారని కలెక్టర్ పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియ గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. పోలింగ్ స్టేషన్ల మార్పుకు సంబంధించి ఏవైనా సూచనలు ఉంటే తెలియ చేయవచ్చని, వాటిని ఈఆర్వోలు పరిశీలించి తగిన నివేదికలు ఇస్తారని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.. పోలింగ్ స్టేషన్లు సాధ్యమైనంత వరకు ప్రబుత్వ భవనాల్లో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ స్టేషన్ లలో ర్యాంప్, టాయ్లెట్ విత్ రన్నింగ్ వాటర్, కరెంట్ ఉండేలా చర్యలు తీసుకుంటా మన్నారు. కుటుంబ సబ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ లో ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు, బిఎస్పి జిల్లా ఇంఛార్జి జి.అరుణ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి నరసింహవర్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అలీ ఖాన్, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సుధాకర్ బాబు, కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి ఎం.రాజశేఖర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 30 నుండి జగనన్న..
ఆరోగ్యసురక్ష క్యాంపులు..!

- వైద్యసేవలపై విస్తృత ప్రచారం కల్పించండి : జిల్లా కలెక్టరు

నంద్యాల, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః

ఈనెల 30వ తేది నుండి జగనన్న సురక్ష ఆరోగ్యక్యాంపులను పకడ్బందిగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వైద్యాధికారులను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్‌హాల్ నుండి జిల్లాలోని అన్ని ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్ డా.రాగిరి వెంకటరమణ, డిసిహెచ్‌ఎస్ కో-ఆర్డినేటర్ డా.జఫుల్లా, జడ్పీ డిప్యూటి సిఇఒ సుబ్బారెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లాకో-ఆర్డినేటర్ రూపేంద్రనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని 369 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, 16 అర్బన్‌హెల్త్ క్లినిక్‌లు, ఇతర ఆరోగ్యకేంద్రాల్లో జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణ ప్రతే ్యక శ్రద్ధతీసుకోవాలని అదేశించారు. క్యాంపుల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావుఇవ్వకుండా కృషిచేయాల ్నారు. సచివాలయ ఆరోగ్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాకార్యకర్తలు, వాలంటీర్ల సహకారంతో ఇంటింటి సర్వే నిర్వహించి టోకెన్లు పంపిణి చేయాలని అదేశించారు. సర్వేలో దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణీలు, బాలింతలు గుర్తించి వైద్యశిబిరానికి తరలించాలని సూచించారు. సురక్ష క్యాంపుల ద్వారా అందించే వైద్యసేవలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాల ్నారు. కార్యక్రమానికి సంబంధించి సిబ ్బంది, వైద్యులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టరు అదేశించారు. కార్యక్రమంలో వివిధ మండలాల పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ ఇంచార్జీల పరిపాలన..!

- ఆత్మకూరు మున్సిపాలిటిలో వేదిస్తున్న సిబ్బంది కొరత..!
- కుంటుపడుతున్న అభివృద్ధి
- ఖాళీగా ఉన్న పోస్టులో అధికారులను ఎప్పుడు నియమిస్తారు..

ఆత్మకూరు సెప్టెంబర్23, ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలో జరిగిన అధికారుల బదిలీల పక్రియ పూర్తయి దాదాపుగా 5నెలలు కావస్తున్నప్పటికి ప్రభుత్వ కార్యాలయాలో అధికారులు లేక ప్రజలకు తప్పని తిప్పలుగా మారిందని చెప్పవచ్చు. ఆత్మకూరు గ్రేడ్ 2 మున్సిపాలిటిలో సిబ్బంది కొరత ఉండడంతో ఎక్కడవేసిన గొంగలి అక్కడే ఉండేదనే చందంగా మారిందని చెప్పవచ్చు. 2012 సంవత్సరంలో మేజర్ గ్రామ పంచాయతీ నుంచి నగరపంచాయతీ రూపాంతరం చెందింది. కాలక్రమేనా నగర పంచాయతీ మూడో శ్రేణి నుండి రెండోవ గ్రేడ్ 2 మున్సిపాలిటిలో నిలచింది. ప్రతి సంవత్సరం రూ.3 నుంచి రూ.4కోట్ల ఆదాయం ఉన్న ఈ మున్సిపాలిటిలో 58వేల నుంచి 68వేల జనాభ ఉంటుందని అధికారులు గణంకాలు తెలుపుతున్నాయి. ప్రస్తుతం 24 వార్డులలో గ్రేడ్ 2 మున్సిపాలిటిగా ఉండడంతో పట్టణంలో సిబ్బంది కొరత వలన అభివృద్ది కుంటుపడుతుందని చెప్పవచ్చు. ఈ మున్సిపాలిటిలో ఇటివలే బదిలీలు అయిన వారి స్థానంలో కొత్తవారిని ఇంక నియమించలేదు. అలాగే ఖాళీగా ఉన్న ఈ పోస్టులలో మేనేజర్‌గా ఉన్న వెంకటేశ్వరరావు కళ్యాణ దుర్గం మున్సిపాల్ కమీషనర్‌గా డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఈ అధికారి స్థానంలో మరో ఇంచార్జీని నియమించారు. శానిటరి ఇన్‌స్పేక్టర్ పోస్టు గత మూడు సంవత్సరాల నుంచి ఖాళీగానే ఉంది. ఈ పోస్టును భర్తీ చేసేందుకు అధికారులు ఉత్తర్వులు జారీ చేయలేక పోతున్నారు. మరో వైపు టౌన్ ప్లానింగ్ అధికారి రాసలీలాల విషయంలో బదిలీపై వెళ్లిపోయారు. ఇంత వరకు ఆ అధికారి స్థానంలో ఎవరిని నియమించలేదు.

• వివరాలు 2లో

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలో జరిగిన అధికారుల బదిలీల పక్రియ పూర్తయి దాదాపుగా 5నెలలు కావస్తున్నప్పటికి ప్రభుత్వ కార్యాలయాలో అధికారులు లేక ప్రజలకు తప్పని తిప్పలుగా మారిందని చెప్పవచ్చు. ఆత్మకూరు గ్రేడ్ 2 మున్సిపాలిటిలో సిబ్బంది కొరత ఉండడంతో ఎక్కడవేసిన గొంగలి అక్కడే ఉండేదనే చందంగా మారిందని చెప్పవచ్చు.

అర్ధరాత్రి మాజీ మంత్రి.. అఖిల ప్రియ అరెస్టు..!

- అఖిల ప్రియ ఆమరణ నిరాహారదీక్ష భగ్నం..
- తగ్గేదేలే అంటున్న అఖిల ప్రియ..
- ఎస్పీ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేస్తా....

జిల్లా కేంద్రమైన నంద్యాలలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అర్‌కే ఫంక్షన్‌హాల్ వద్ద గత రెండు రోజులుగా నిరాహారదీక్ష చేపట్టారు. నారా చంద్రబాబు నాయుడు నంద్యాల్లో ఎక్కడైతే అరెస్టు చేశారో ఆర్‌కె ఫంక్షన్‌హాల్ వద్ద మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, ఆమె సోదరుడు జగత్‌విఖ్యాత్‌రెడ్డి గత రెండు రోజులుగా నిరాహారదీక్ష చేపట్టారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత నిమజ్జనం పూర్తి అయిన అనంతరం తెల్లవారుజామున 3 గంటలకు అఖిలప్రియ ఆమరణ నిరాహారదీక్షను పోలీసులు భగ్నం చేశారు. వందలాది మంది పోలీసులు నిరాహారదీక్ష శిబిరానికి చేరుకొని అఖిలప్రియను సోదరుడు జగత్‌విఖ్యాత్‌రెడ్డిని పోలీసులు బలవంతంగా పోలీస్‌వాహనంలో తీసుకెళ్లారు.

నంద్యాల, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః

వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఆళ్లగడ్డలోని తమ సొంత ఇంటికి తరలించారు. సొంత ఇంటికి తరలించినా దీక్ష విరమించేది లేదంటూ భీష్మించుకొని కూర్చున్నారు. బలవంతంగా తనను, తన సోదరున్ని పోలీసుల ద్వారా ఇంటిదగ్గరకు తీసుకెళ్లి వదలిపెట్టడం అన్యాయం అంటూ బీష్మించుకొని కూర్చున్నారు. నిబంధనల మేరకు అన్ని అనుమతులు తీసుకొని రిలేనిరాహారదీక్షకు కూర్చున్నానని అయినప్పటికి పోలీసులు బలవంతంగా తీసుకెళ్లడం అన్యాయం అన్నారు. ఎస్పీ కార్యాలయం ఎదురుగా దీక్షకు పూనుకుంటానని ఆమె బ్రెవాచ్చరించారు. ఏమైనా ప్రమాదం జరిగితే అందుకు నంద్యాల జిల్లా ఎస్పీతో పాటు పోలీసులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వందలాది మంది కార్యకర్తలు ఆమె ఇంటిపద్దకు చేరుకోవడం విశేషం. ఆళ్లగడ్డలో ఎలాంటి ఉద్రిక్తతలు నెలకొనకుండా పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తున ్నట్లు తెలిపారు.

పెండింగ్ ఫార్మ్స్..
డిస్పోజ్ చేయండి..!

: స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : పెండింగ్ ఫార్మ్స్ త్వరితగతిన డిస్పోజ్ చేసేలా చర్యలు చేపట్టాలని పాణ్యం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మరియు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఏఈఆర్ఓలను ఆదేశించారు. శనివారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో పాణ్యం నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై పాణ్యం నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి మరియు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫార్మ్ 6, 7, 8 నందు వచ్చిన క్లెయిమ్స్ ను కూడా రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలపాలన్నారు. ఎక్కడైనా నూతన పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సి వస్తే అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో రెండు శాతం కంటే ఎక్కువ ఆడిషన్స్ చేసిన వాటిని పూర్తిస్థాయిలో పరిశీ లించాలన్నారు. ఫార్మ్ 6 పరిశీలనకు సంబంధించి దరఖాస్తుదారుని చిరునామా కోసం ఆధార్ కార్డ్, వయసు నిర్ధారణ కోసం పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ ను, ఫార్మ్ 7 కు సంబంధించి ఓటర్ చనిపోయి ఉంటే తప్పనిసరిగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవడంతో పాటు, డెత్ సర్టిఫికెట్ లేకపోతే ఇరుగుపొరుగు వారితో వివరాలు సేకరించి పంచనామా సిద్ధం చేసుకోవాల ్నారు, ఫార్మ్ 8 ద్వారా దరఖాస్తుదారుడు ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలంటే అందుకు తగిన జత చేయాల ్నారు. వైఎస్సార్ సిపి పార్టీ ప్రతినిధి మాట్లాడుతూ కొంత మంది బిఎల్ఓలు పూర్తి స్థాయిలో పరిశీలించకుండా జాబితా నుండి తొలగిస్తున్నారని తెలుపగా, జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ అలా జరిగే అవకాశం లేదని ప్రతి ఒక్క డిలిషన్ ను కూడా పరిశీలించడం జరుగుతుంద ్నారు. సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి హనుమంత్ రెడ్డి, సురేష్, కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు, ఓర్వకల్లు తహశీల్దార్ శివ రాముడు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులు పెట్టిన వారు మూల్యం చెల్లించుకోక తప్పదు..

- మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు

ఆదోని, సెప్టెంబరు 23,ప్రభాతవార్త

తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు పెట్టిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు, తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు,జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరిలు అన్నారు. శనివారం తెలుగుతమ్ముళ్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర అరెస్టుకు సంఘీభావంగా రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. అలాగే జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీలు,గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ ఎత్తివేసిన వాటి మీద హామీలు అమలు చేయని వాటి మీద గోవింద నామాలతో చెవిలో పువ్వులు పెట్టుకుని శిరస్సుకు మూడు నామాలు పెట్టుకుని గోవింద నామాలతో నినాదాలు చేస్తూ నిరసన తెలపడం జరిగింది. టిడిపి నాయకులు సమాజ మాజీ అధ్యక్షులు సాకారే మారుతి,గిడ్డు శంకర్,నాయకులు,కార్యకర్తలు దీక్షలో కూర్చున్న వారికి మద్దతుగా నిలిచి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువాళ్లు ఏకమవుతున్నారన్నారు. చంద్రబాబును జైలుకు పంపి జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నట్లయిందన్నారు. వేలకోట్ల టర్నోవర్ గల ఐటి కంపెనీల సిఈఒలు సైతం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతున్నారన్నారు. ప్రజలందరు చంద్రబాబు వెంట ఉన్నారన్నారు. సైకో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ దీక్షలో సాకరె గోపాలకృష్ణ, సాకరె ఈరన్న,సాకరె లక్ష్మన్న,సాకరె నాగరాజు, పిసే మహిపాల్,ఆర్‌కట్ శివకుమార్,అంబలిడాగే యువరాజ్,సర్దే హరికృష్ణలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న,సాకరె ధరంగి శంకర్ రావు, ఎక్బోటే పత్తికొండ అరుణ్ ,కమలేరాజు, సరోడే నాగరాజు,ఆదిశేషువు,లక్ష్మణ,ఎక్బోటి అనిల్,ఎక్బోటే వెంకటేష్,సాకరె నాగరాజు,సాకరె లక్ష్మీనారాయణ,కొంగే పొంపతి అర్కోట్ శివకుమార్, శ్రీకాంత్,ఏలిగే రమేష్,సాకరె సుధాకర్,రామస్వామి,బసవరాజు,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

రాష్ట్రానికి పట్టిన శని అంతమయ్యే రోజులు దగ్గరలోనే ఉంది :

రాష్ట్రానికి పట్టిన శని అంతమయ్యే రోజులు దగ్గరలోనే ఉందని తెదేపా సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప, సౌధీరవూఫ్‌లు అన్నారు. శనివారం నియోజకవర్గంలో తెదేపా నాయకులు చేస్తున్న రిలేని రాహార దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాంబగల్ ఫకృద్దీన్, సోమశేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు రామచంద్ర,మల్లికార్జున,శ్రీనివాసులు,మల్లేశ్వరప్ప ,మద్దికెర రామకృష్ణ,మైనార్టీ ఎండి హుస్సేన్, నారాయణపురం షాపావలి,కారుమంచి ఇస్మాయిల్ భాష,సలకలకొండ శీను,రామకృష్ణ, గోవిందు, నాగరాజు, తిమ్మప్ప, శేకన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిలేటిస్వామికి
రూ.1.54లక్షల ఆదాయం

బేతంచెర్ల,సెప్టెంబర్23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి రూ.1,54,370ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారికి విరివిగా తరలివస్తూ ఉంటారు.ఇటీవల దాదాపుగా సంవత్సరకాలంగా ప్రతి శనివారం రూ.3లక్షలకు పైగానే ఆదాయం చేకూరేది. అయితే వినాయక ఉత్సవాల సందర్భంగానో మరియే కారణంచేతనో ఈ వారం భక్తులు చాలా స్వల్పంగా స్వామివారి దర్శనార్థం రావడంతో ఆదాయం పూర్తిగా పడిపోయింది.

ఆలయ నిర్మాణ పనులపై...
ఎందుకు ఇంత నిర్లక్ష్యం..!?



: చరిత్ర కలిగిన ఆలయ అభివృద్ధికి ఎన్నో ఆటంకాలు
: రాములవారి కళ్యాణ మహోత్సవానికి సిద్ధం అయ్యేనా
: నత్తనడకన సాగుతున్న పనులపై అధికారుల పర్యవేక్షణ కరువు
: మొదటి కాంట్రాక్టర్‌కు ఆనారోగ్యంతో పనులు నిలిపివేత
: కర్నాటక నుంచి మరో కాంట్రాక్టర్ కోసం ఎదురుచూపులు

ఆత్మకూరు సెప్టెంబర్23, ప్రభాతవార్త:

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో గత మూడు సంవత్సరాల క్రితం దేవదాయశాఖ నిధుల చేత రూ.40లక్షలతో సీతారాముల ఆలయాని పునరుద్దరణ పనులు కొనసాగించే విదంగా దవదాయశాఖ చర్యలు చేపట్టింది. టెండర్ రూపంలో కాంట్రాక్టర్ పనులను కొనసాగించే విదంగా ముందుకు తీసుకెళ్లారు. కాంట్రాక్టర్‌కు అనారోగ్యంతో పనులు చేయలేకపోయారనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులకు బడ్జెట్ అందుబాటు లోఉన్నప్పటికి దేవదాయశాఖ అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విషయాని శ్రీరాముని భక్తాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి చరిత్ర కలిగిన ఈ పురాతనమైన శ్రీరాముని ఆలయాని నూతన ఆలయంగా నిర్మించేందుకు దేవదాయశాఖ అధికారులు చేసిన హడావిడి అంత ఇంత కాదని చెప్పవచ్చు. మూడు సంవత్సరాల నుంచి శ్రీరామనవమి పండుగ ఉత్సవాలను ఎంతో గొప్పగా జరుపుకునేవారు. అనుకున్న సమయంలో ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసి భక్తాదులకు సీతారాములవారి దర్శనంను కల్పించే విదంగా చోరవ తీసుకోవాల్సిన భాద్యత అధికారులపై ఉన్నప్పటికి పనులు మాత్రం ఎక్కడా వేసిన గొంగలి అక్కడే నిలచిపోయిందనే చందంగా మారిందని చెప్పవచ్చు. త్వరలోనే దసరా పండుగ బ్రహోత్సవాలు అక్టోబర్ నెలలో ప్రారంభం కానున్నాయి. పట్టణంలో భక్తాదులు ఈ బ్రహోత్సావలకు హాజరయ్యే వారు ముందుకు సీతారాముల వారి ఆశీర్వాదం తీసుకోని ముందుకు వెళ్లే వారు. రాజాపీదిలో ఈ ఆలయంను ఎంతో చరిత్ర గాంచిన విదంగా ఉండేది..

దేశంలో ఆయోధ్య రామ మందిరం పనులు శరవేగంగా కొనసాగుతున్నప్పటికి భక్తాదులు సీతరాముల వారి దర్శన బాగ్యం కోసం ఎదురుచూస్తున్న విషయం అందరికి తెలసింది. అయితే కొన్ని ప్రాంతాలలో రాములవారి ఆలయాలు పురాతనంగా ఉండడంతో సీతరాముల ఆలయాలను నూతనంగా నిర్మించే కార్యక్రమాలను దేవదాయశాఖ ఆద్వర్యంలో పెద్దఎత్తున కొనసాగించారు. ఇందులో భాగంగానే 700ల సంవత్సరాలు చరిత్ర కలిగిన సీతరాముల ఆలయంపై నత్తనడకన సాగుతున్న అభివృద్ధి పనులపై ప్రభాతవార్త పాఠకులకు ప్రత్యక కథనం.

2లో

యువత మేధస్సుతో..
సాంకేతిక అభివృద్ధి..!

: ఐఐఐటీడీఎమ్ ఐదవ స్నాతకోత్సవం

కర్నూలు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :

భవిషత్‌లో సాంకేతిక రంగం అభివృద్ధికి నేటి భావితరాలే మైలురాయిగా నిలవాలని ఇంజనీరింగ్ రంగ నిపుణులు డాక్టర్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఐఐఐటీడీఎమ్ కర్నూల్ యొక్క ఐదవ స్నాతకోత్స వం శనివారం, 23 సెప్టెంబర్ 2023 న ఘనంగా జరిగింది. ప్రస్తుత ఐఐటీ హైదరాబాద్ చైర్మన్ మరియు సియాంట్ సంస్థ వ్యవస్థాపకులు, ఇంజనీరింగ్ రంగ నిపుణులైన డాక్టర్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మన దేశ అభివృద్ధికి నూతన ఇండస్ట్రీ 4.0 ఎదుగుదలకి భావితరాలే మైలు రాయి అని విద్యార్థులను ప్రోత్స హించారు. ఐఐటిడిఎంని స్థాపించిన 9 సంవత్సరాల సమయంలోనే ఎంతగానో అభివృద్ధి చెందింది అని, సమాచార సాంకేతిక రంగాలలోనే కాకుండా డిజైన్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లోనూ అందరికంటే ముందడుగు వేయడం గర్వపడే విషయమని తెలిపారు. డైరెక్టర్, ప్రొఫెసర్ డి వి ఎల్ ఎన్ సోమయాజులు, 2022-2023 విద్యా సంవత్సరానికి డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగం లో ఇన్స్టిట్యూట్ యొక్క ప్రగతిని ఈ సందర్భంగా వివరించారు. ఐఐటీడీఎం కర్నూల్లోని కోర్సులు మరియు పాఠ్యాంశాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్, డిజైన్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ మొదలైన ఇంజనీరింగ్ మరియు సైన్సులలో సంబంధిత పరిజ్ఞానాన్ని ప్రోత్స హిస్తాయి. ఇన్స్టిట్యూట్ యొక్క వివిధ కోర్సులలో ఈ సంవత్సరం ఉత్తీర్ణులైన 117 మంది బి. టెక్ మరియు ఒక ఎం. టెక్. విద్యార్థులందరికీ ఈ స్నాతకోత్స వంలో డిగ్రీలు ప్రదానం చేశారు. బి. టెక్ సీఎస్ఈ, ఈసీఈ, మెకానికల్ బ్రాంచ్‌లలో టాపర్స్‌గా నిలిచిన కె సాయి దీపిక లహరి, ఎస్ ప్రవళిక, హర్ష తేజ విద్యార్థులకు బంగారు పతకాలు అందజేసారు. అన్నీ విభాగాలలో ఓవరాల్ టాపర్ గా నిలిచిన విద్యార్థిని కె సాయి దీపిక లహరికి కూడా బంగారు పతకం అందజేసారు. సీఎస్ఈ డిపార్ట్‌మెంట్‌లో అతుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని కె సాయి దీపిక లహరికి, దుర్వాసుల మాణిక్యాంబ స్మారక బంగారు పతకం బహుకరించారు.

పొంగిన వాగులు వంకలు

- ఆనందంలో రైతులు

చాగలమర్రి,సెప్టెంబర్23,ప్రభాతవార్త: శుక్ర,శనివారాల్లో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.లోతట్టు ప్రాంతాలైన బ్రాహ్మణపల్లె,కలుగొట్లపల్లె,ఆవులపల్లె గ్రామాలకు వెళ్లే వంతెన పై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సకాలంలో భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఏడాది జూన్ నుండి ఇప్పటి వరకు ఆడపాదడపా పడిన చినుకులకు రైతులు నామమాత్రంగా పంటలు సాగు చేశారు.వర్షాలు సరిగాపడక నీటి ప్రాజెక్టులు నిండకపోవడంతో తెలుగుగంగా,కేసీకెనాల్,బవనాసినది,వక్కిలేరువాగు మండలంలోని పలు చెరువులు నీరులేక వెలవెలాపోయాయి.బోర్ల కింద కూడా అంతంతమాత్రంగానే సాగు చేయడం జరిగింది.సెప్టెంబర్ చివరి వారం వస్తున్న కూడా వర్షం కురవకపోవడంతో రైతులు వేసిన పంటలను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడ్డారు.దీంతో మొక్కజొన్న,జొన్న,మినుము,కంది,పత్తి తదితర పంటలు ఎండుదశకు చేరుకున్నాయి.కాని శుక్ర,శనివారాల్లో తెల్లవారుజామున భారీగా వర్షం కురవడంతో మండలంలో వంకలు,వాగులు అన్ని పొంగి ప్రవహించడంతో భూగర్భ జలాలు పెరిగి బోర్లలో పుష్కలంగా నీరు వస్తాయని రైతులు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.సెప్టెంబర్ చివరి వారంలో కురిసిన ఈ వర్షం రైతులకు ఎంతో మేలు చేసిందని చెప్పుకోవచ్చు.

ఆలయ నిర్మాణ పనులపై.. ఎందుకు ఇంత నిర్లక్ష్యం..!?

(తరువాయి)

ప్రస్తుతం దేవదాయశాఖ అధికారులు చేస్తున్న చిన్న చిన్న తప్పిదాలతో ఈ ఆలయ పునరుద్ధరణ పనులు అలాగే నిలచిపోవడంతో సీతరాముల వారి భక్తాదులు అధికారుల తీరుపై కాంట్రాక్టరుల నిర్లక్ష్యంపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలోనే వనులు చేసే విదంగా చోరవ తీసుకుంటాం... వేదపండితులు దేవరవల్లి భీమాచార్యులు

సీతరాముల ఆలయం పునరుద్ధరణ పనులను త్వరగా చేసే విదంగా చోరవ తీసుకుంటామని ఆలయ వేదపండితులు దేవరపల్లి భీమాచార్యులు తెలిపారు. ఆలయంలో 30శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగతా 70శాతం పనులను పురాతనంగా నిర్మించిన రాములవారి కళ్యాణ మండంపై స్లాప్ వేయడంలో కొంత సమయం పడుతుందని వివరించారు. పూర్వ కాలం వేసే పద్ధతిలో కంకరవేసి సున్నం, ఇటుక, గచ్చకాయాలు, ఇసుక, గరకాయ, వంటివి మరెన్నో కలిపి వారం రోజుల పాటు వీటిని నీటిలో నాన్నపెట్టి పురాతనమైన రాములవారి కళ్యాణ మండపంపై స్లాప్ వేసే విదంగా చోరవ తీసుకుంటామని తెలిపారు. గత మూడు నెలల క్రితం ఆళ్ళగడ్డ నుంచి కొందరి పిలపించే విదంగా మాట్లాడం జరిగిందన్నారు. వారు దేవాలయాలలో రాతికట్టడాలలో 1000 సంవత్సరాలు నిలిచే విదంగా పనులు చేపట్టేందుకు ఆలస్యం అవుతుందన్నారు. వరుస క్రమ పద్ధతిలో స్లాప్ వేసేందుకు ఆళ్ళగడ్డ నుంచి అతి త్వరలోనే బృందం రాబోతుందని తెలిపారు.

ఈ విషయంపై దేవదాయశాఖ ఈఓ కార్తీక్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా... పట్టణంలో రాజావీదిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాములవారి దేవాలయ అభివృద్ధి పనుల నిర్లక్ష్యం ఎక్కడ జరగలేదన్నారు. మొదటి కాంట్రాక్టర్‌కు ఆనారోగ్యంతో ఇబ్బందివడుతుండడంతో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని వివరించారు. కర్నాటక రాష్ట్రం నుంచి మరో కాంట్రాక్టర్‌తో త్వరలోనే పనులు చేపడుతామని దేవదాయశాఖ ఈఓ కార్తిక్ శనివారం ప్రభాతవార్తతో తెలియజేశారు.

ఇంకెన్నాళ్లు ఇంచార్జీల పరిపాలన..!

(తరువాయి) సూపరిడెంట్ పోస్టు ఖాళీగానే నిలచింది. బిల్డింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో పట్టణంలో విచ్చలవిడిగా అనుమతులు లేకుండా అక్రమకట్టడాలను ముందుకు సాగిస్తున్నారు. ముఖ్యంగా మున్సిపాలిటి స్థాయిలో ఇంజనీరింగ్ విభాగంలో డీఈఈ అధికారిని ఇంత వరకు నియమించలేదు. కేవలం ఇంచార్జీ పరిపాలన కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఏఈగా విధులు నిర్వహిస్తున్న అధికారి బదిలీపై వెళ్లడంతో ఇంజనీరింగ్ విబాగంలో అలాగే ఖాళీగా ఉంది. మరో ఇద్దరు హెల్త్ అసిస్టేంట్‌లను నియమించాల్సి ఉన్నప్పటికి ఆ స్థానం అలాగే ఖాళీగా నిలచింది. పట్టణంలో దినదినాభివృద్ధి కుంటు బడుతున్న విషయాని ఉన్నతాధికారులు ఎందుకు దృష్టి సారించలేక పోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రేడ్ 2 మున్సిపాలిటిలో పారిశుద్ధ్య కార్మిక సిబ్బంది, ఇతర శాఖలో పనిచేసే సిబ్బంది కొరత అధికంగా ఉండడంతో గ్రేడ్ 2 మున్సిపాలిటిలో ప్రజలకు అరకొర పరిపాలన కొనసాగుతుందని అధికంగా వినిపిస్తున్నాయి. దీనిపై ఇప్పటికైన ప్రజాప్రతినిధులు స్పందించి ఖాళీగా ఉన్న అధికారుల స్థానంలో భర్తీ చేసే విదంగా చోరవ తీసుకోవాలని పట్టణ ప్రజలు విన్నవిస్తున్నారు.

దళితుల హక్కులకై-రక్షణకై కలిసికట్టుగా కదిలిరండి..

- వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు

ఆలూరు,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : దళితుల హక్కులకై-రక్షణకై కలిసికట్టుగా కదిలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబులు పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న దళిత రక్షణయాత్రలో భాగంగా నియోజకవర్గకేంద్రమైన ఆలూరు పట్టణంలో జీపుజాత కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు స్థానిక కెవిపిఎస్ నాయకులు గోపాల్,రంగనాథ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబులు మాట్లాడుతూ దళితులపై రాష్ట్రంలో ప్రతి 15ని॥లకోసారి ఎక్కడో ఒక చోట కులవివక్ష, దాడులు,భూ ఆక్రమణ,లైంగిక వేధింపులు,హత్యలు,అత్యాచారాలు పెద్దఎత్తున జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక రకాల పోరాటాల అనంతరం వచ్చిన ఎస్సి,ఎస్టి హత్యాచారాల నిరోధక చట్టం రోజురోజుకు అపహాస్యం అవుతుందని మండిపడ్డారు. అదేవిధంగా ఈనెల 29న విజయవాడలో వేలాది మందితో గర్జించే నిరసన గళంలో ప్రతిఒక్కరు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐడబ్లు య నాయకులు బాలకృష్ణ,కృష్ణ,కెవిపిఎస్ నాయకులు రమేష్,విజయమ్మ,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ప్రభుత్వం వైసీపీ యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి

- కుంబళనూరుక్యాంపులో రెండో రోజూ కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

ల్లకొతాళం, సెప్టెంబర్23, ప్రభాతవార్త ; ప్రభుత్వం ప్రజలకు ఎప్పటికప్పుడు సంక్షేమ పథకాలను అందిస్తూ అండగా నిలిచిందని వైఎస్సార్సీపీ యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని కుంబళనూరు గ్రామ సచివాలయం పరిధిలోని కుంబళనూరు, కుంబళనూరు క్యాంపు-2 గ్రామాల్లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులతో ప్రభుత్వం తరపున అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అర్హత ఉండి కూడా ఇంకా పథకాలు అందకపోతే అలాంటి వారికి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా తక్షనమే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమదృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రప్రరభుత్వం ప్రత్యేకంగా రూ.20 లక్షలు నిధులతో అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందరమ్మ., వీరేష్, ఎంపీటీసీ ముత్తన్న, ఆయా మండలాల నాయకులు దేశాయ్ ప్రహ్లాద, ఈరన్నస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ నాగరాజుగౌడ్, ఎంపీపీ అమరేశ, కో-ఆప్షన్ మెంబర్ మాబుసాబు, రామన్నగౌడ, బుచ్చయ్యచౌదరి, చక్రవర్తి, అనిల్, ఏకాంరెడ్డి, మండల ఎంపీడీఓ సుబ్బారాజు, పీఆర్ ఏఈ శ్రీనివాస్, ఏఓ శేషాద్రి, పంచాయతీ కార్యదర్శి యోగీశ్వర, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు చెన్నబసప్ప, మర్రేగౌడ, సోమశేఖర్, బసప్పగౌడ, పాండు, మారెప్ప, శివరామ్, వివిధ గ్రామాల నాయకులు ఎంపీటీసీలు, సరఎ ంచ్ పాల్, మహేష్, లింగన్నగౌడ, ముక్కన్న, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కన్వీనర్లు, వైసీపీ నాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్పత్రి అభివృద్ధికి సహకరిస్తా- ఎం.పి.పి.

నందికొట్కూరు,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:

మండలంలోని బ్రాహ్మణకొట్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి తమ వంతుగా సహకరిస్తామని సమస్యలు తెలిపితే ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళుతామని యం.పి.పి. మురళీకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం జరిగిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటున్నదని, కావున సమస్యలు ఉంటే కమిటీ ద్వారా పరిష్కారించేందుకు చర్యలు తీసుకుందామని, అంతేకాక వైద్య సిబ్బంది కూడ సమయపాలన పాటించి విధులకు హాజరై ప్రజలకు సేవలు అంధించాలని ఆయన తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డా.సుబ్రమణ్యం, 10.బొల్లవరం, బ్రాహ్మణకొట్కూరు సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగి మృతదేహానికి ప్రదీప్‌రెడ్డి నివాళి

మంత్రాలయం, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త: నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్ణాణానికి చెందిన సిడబ్ల్యుసి రిటైర్డ్ ఉద్యోగి ముల్లా అబ్దుల్ రజాక్ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి శనివారం వారి కటుంబాన్ని పరామర్శించారు.మృతి చెందిన రజాక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వీరి కటుంబాని కి అండగా ఉంటామని ప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు.వీరివెంట వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,సర్పంచ్ భీమయ్య తదితరులు ఉన్నారు.

25న రాష్ట్రస్థాయి మహాధర్నా

బనగానపల్లె,సెప్టెంబర్23,ప్రభాతవార్త: జగనన్న గోరుముద్ద కార్మికుల వేతనాల పెంపు కొరకు ఈనెల 25న ఏఐటీయుసీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మహాధర్నా చేపట్టనున్నట్లు ఏఐటీయుసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివబాలకృష్ణ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న గోరుముద్ద పథకంలో పనిచేస్తున్న 86,500 వంది పేద మహిళా కార్మికులు రూ.3వేల వేతనంతో జీవనం కొనసాగించలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వీరికి వేతనాలు పెంచి,జగనన్న మెస్ చార్జీలను పెంచాలని కోరారు.సెప్టెంబర్ 25న విజయవాడలో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నానను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక కార్మికులతో కలిసి ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు అమీనా,జైన,హుస్సేన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే భూరక్ష పథకం

బనగానపల్లె,సెప్టెంబర్23,ప్రభాతవార్త:

రైతుల భూ సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న భూహక్కు భూరక్ష పథకం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని యాగంటి ఆలయ పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి తెలిపారు.శనివారం బనగానపల్లె మండలం మీరాపురం గ్రామంలో రైతులకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం ద్వారా విడుదలైన పట్టాదారుపుస్తకాలను తోట బుచ్చిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పొలాల హద్దుల విషయంలో జరుగుతున్న భూతగాదాలను పరిష్కరించేందుకు జగనన్న భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా రైతుల పొలాలన్నింటిని రీ సర్వేచేసి వారికి పట్టాదారు పాసుపుస్తకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.దీని ద్వారా రైతుల పొలాల విషయంలో భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రావని ఆయన తెలియజేశారు.అలాగే పేద ప్రజల సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.అర్హులైన లబ్దిదారులకుందరికి కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి సచివాలయ,వలంటరీ వ్యవస్థ తీసుకువచ్చి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో డబ్బు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అలాగే బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే గా కాటసాని రామిరెడ్డిలను మళ్లీ గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

టమోట రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

పత్తికొండ,సెప్టెంబర్23,ప్రభాతవార్త:

పత్తికొండ మండలంలోని టమోట రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని బీజేపీ,జనసేన నాయకులు కోరారు.శనివారం బీజేపీ,జనసేన నాయకులు పట్టణంలోని మార్కెట్‌యార్డు దగ్గర రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సి.సి.రంగన్న,జనసేన నాయకులు రాజశేఖర్‌లు మాట్లాడుతూ టమోట రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరారు.నియోజకవర్గ పరిధిలో రైతులు టమోటను ఎక్కువగా పండిస్తుంటారని కాని ప్రస్తుతం ఈ కూరగాయకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పంటను సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నరన్నారు.రైతులు ఆరుగాలం కష్టవడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో అప్పులపాలవుతున్నారన్నారు.గిట్టుబాటు ధర కల్పించకపోతే దశవారిగా ఆందోళనలను చేపడతామని వారు హెచ్చరించారు.

దళిత రక్షణయాత్ర జీపుజాతాకు ఘన స్వాగతం

కౌతాళం, సెప్టెంబర్23, ప్రభాతవార్త ; దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటంలో భాగంగా దళిత రక్షణ యాత్ర కార్యక్రమాన్ని కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా జీపుజాతాను చేపట్టారు. ఈ జీపుజాతా శనివారం కౌతాళంకు చేరుకుంది. కేవీపీఎస్, ప్రజా సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు మితిమీరి పోయాయన్నారు. దీనికి వ్యతిరేకంగా దళితులందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దళితుల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములను భూస్వాములకు కట్టబెట్టెడం కోసం 9/77 చట్టాన్ని సవరణ చేయడం జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను నిర్వీర్యం చేశారని, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించి దళితులను మరింత వెనక్కి నెట్టిందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న, మండల కార్యదర్శి ఈరన్న, కేవీపీఎస్ మండల నాయకులు మారయ్య, వీరేష్, జైభీమ్ నాయకులు, మాజీ సర్పంచ్ అవతారం, ఆర్‌సీసీ నాయకులు రాజు, కౌతాళం, కామవరం గ్రామ సర్పంచులు పాల్‌దినకర్, వసంత సంఘీభావం తెలిపారు. కేవీపీఎస్, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏడీఎగా బాలవర్థిరాజు

ఆదోని రూరల్,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : ఆదోని ఏడీవీగా బాలవర్థిరాజు శనివారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏడీఎగా విధులు నిర్వహిస్తున్న గిరిష్‌కుమార్ మెడికల్ లీవ్‌లో వెళ్లడంతో ఆదోనికి ఇంచార్జ్ ఏడీఎగా తను వచ్చినట్లు తెలియజేశారు. మార్కెట్‌లో రైతులకు ఫర్టిలైజర్ షాపులలో మందులు అధిక ధరలకు విక్రయించినట్లయితే తమకు తెలియజేస్తే అలాంటి ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే తమకు సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

26న వయోవృద్ధుల విస్తృత స్థాయి సమావేశం

ఆదోని,సెప్టెంబరు 23,ప్రభాతవార్త

ఈ నెల 26వ తేదీన మంగళవారం పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల ఎదురుగా మెట్రో ఫంక్షన్ హాల్ నందు వయోవృద్ధుల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వయోవృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ గోపాల్‌రెడ్డి,సీనియర్ సిటిజన్లు దేవదాసు,పెద్దహరివాణం ఆదినారాయణరెడ్డిలు తెలిపారు. శనివారం స్థానిక భీమాస్ హాల్ నందు వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా,రాష్ట్రం,దేశంలో సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కొరకు విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున నియోజకవర్గంలో 60సం॥లు పూర్తయిన వయోవృద్ధులందరు ఈ సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు.

స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

ఆదోని,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : అక్టోబరు 1న విజయవాడలో జరిగే యుటిఎఫ్ 50వసంతాల స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా సహాధ్యక్షులు జీవిత,జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం తహశీల్దార్ వెంకటలక్ష్మి చేతుల మీదుగా గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఆదోని మండల అధ్యక్షులు రామాంజనేయులు,నాయకులు రుద్రముణి,ఉరుకుందయ్య, శివకుమార్‌గౌడ్, నరసయ్యగౌడ్, లింగన్న, రంగన్న,సుధాకర్,రామ్మూర్తి,గంగాధర్, కృష్ణుడు,సిద్దప్ప,శ్రీనివాసులు, రంగారెడ్డి,రమణారెడ్డి, రాముడు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీసెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

- దీక్షలకు మద్దతులు తెలిపిన బీసీ ఇందిరారెడ్డి,టంగుటూరి శీనయ్య,టీడీపీ నాయకులు

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్23,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలను పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం నిర్వహించారు.ఈ దీక్షల్లో టీడీపీ ఎస్సీసెల్ నాయకులు సుధాకర్,ప్రసాద్,సుమన్‌లతోపాటు పలువురు ఎస్సీసెల్ నాయకులు పాల్గొన్నారు.ఈ మేరకు దీక్షల్లో పాల్గొన్న నాయకులకు నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య,పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,లాయర్ నాగేంద్రారెడ్డి,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్ తదితరులు వారికి పూలమాలలువేసి సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సీసెల్ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఎలాంటి ముందస్తు నోటీసులు అందజేయకుండా,ఎఫ్‌ఐఆర్‌లో తన పేరు లేకపోయినప్పటికి అరెస్ట్ చేయడం చాలా దారుణమన్నారు.ఆయన 45సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎలాంటి కేసులులేని మచ్చలేని మనిషి అని వారు తెలిపారు.ముఖ్యంగా ప్రజల్లో చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్న ఆదరణను,నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథాన్ని పట్టడాన్ని చూసి ఈ వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు మొదలైందన్నారు.అలాగే చంద్రబాబు నాయుడిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.అనంతరం దీక్షల్లో పాల్గొన్న వారికి టీడీపీ ఎస్టీసెల్ నాయకుడు కృష్ణనాయక్,పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసపూరిత జీపీఎస్ మాకొద్దు

బనగానపల్లె, సెప్టెంబర్23,ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామంటున్న జీపీఎస్ పెన్షన్ విధానం మాకొద్దు అని నంద్యాల జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి.మాధవస్వామి ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మాధవస్వామి అధ్యక్షతన స్థానిక ఎంపిడివో కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఉపాధ్యాయులు జీపీఎస్ పెన్షన్ విధానం మాకొద్దంటూ ఒంటి కాలిపైన నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వారంలోపే సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకువస్తామని చెప్పారని నాలుగు సంవత్సరాల తరువాత మోసపూరితమైన జీపీఎస్‌ను ఉద్యోగ,ఉపాధ్యాయుల మీద రుద్దడాన్ని ఎటువంటి పరిస్థితుల్లో అంగీకరించేదిలేదని పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సంవత్సరం నుండి ఐదు సంవత్సరాలోపు ప్రజాప్రతినిధులు అధికారంలో ఉండి పదవీ కాలం అయిపోయిన తరువాత వారికి పెన్షన్ ఇచ్చినప్పుడు 30 నుండి 40 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేస్తే ఉద్యోగ,ఉపాధ్యాయులకు నష్టంచేసే జీవో తీసుకువస్తే ఎటువంటి పరిస్థితిల్లో అంగీకరించమని తెలిపారు.సీపీఎస్ విధానం తీసుకురావడం వల్ల ఉద్యోగ,ఉపాధ్యాయుల జీవితాలు పెనం నుండి పొయ్యిలో పడినట్ల అవుతుందని తెలిపారు.జీపీఎస్ పెన్షన్ విధాన నిర్ణయాన్ని విరమించుకోని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే సత్యప్రకాష్,హబీబుల్లా, హరినాథ్‌గౌడ్, మధుసూదన్‌రావు, శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ కంటిన్యూ చేస్తూ ప్రభుత్వం యొక్క కాంట్రిబ్యూషన్ లేకుండా చేసి చివరికి ఉద్యోగికి ఏమాత్రం డబ్బు చేతికి ఇవ్వకుండా 50శాతం పెన్షన్ ఇస్తున్నామని చెప్పి ఉదో ్యగ,ఉపాధ్యాయులకు నోట్లో మట్టి కొడుతుందని దుయ్యబట్టారు. ఈనెల 25వ తేదిన కలెక్టరేట్ ముట్టడిన విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జె.వెంకట కృష్ణుడు, పి.సుబ్బరాయుడు,గోవింద నాయక్,పోలియా నాయక్,కె.రమేష్, విజయ్‌కుమార్, మహబూబ్ బాషా,శేఖర్,వీరేష్,మహబూబ్ బాషా,సుధాకర్,అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆనారోగ్యంతో మృతి చెందిన నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం

గోనెగండ్ల సెప్టెంబరు 23 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కార్యకర్త గుడిసె నాగరాజు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రహంతుల్లా,మండల కాన్వీనర్ నజీర్‌సాహెబ్,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు,టౌన్ అధ్యక్షుడు టి.రమేష్‌నాయుడు,అడ్వకేట్ చంద్రశేఖర్ నాగరాజు కుటుంబసభ్యులను పరమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మృతి చెందిన నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నాగరాజు కుటుంబానికి టీడీపీ పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫకృద్దిన్,అడ్వకేట్ వెంకటేశ్వర్లు,మిన్నల్లా,మరేష్, మదీనా,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉరుకుంద ఈరన్నస్వామి సన్నిధిలో డాక్టరేట్ శరణ్యస్వామి

కౌతాళం, సెప్టెంబర్23, ప్రభాతవార్త ; మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి వారిని శనివారం కర్ణాటక రాష్ట్రం కాటిగి తాలూకా దీవెనహళ్లి నాగన్నకళ్ల గ్రామానికి చెందిన డాక్టరేట్ శరణ్యస్వామి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశపారంపరంగా మేము రోగులకు మందులు ఇస్తామని, అలాగే వైదికరత్న మరియు పుణ్య ప్రవచనాలు కూడా భక్తులకు తెలుపుతామని చెప్పారు. ఇవన్నీ తెలుసుకున్న తమిళనాడు ప్రభుత్వం తనకు డాక్టరేట్‌ను ప్రకటించిందని తెలిపారు. ఇందులో భాగంగానే స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు చెప్పారు. పదులకుంట పంపారెడ్డితాత, నాగిరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదలకై సంతకాల సేకరణ, పోస్టుకార్డు ఉద్యమం

ఆదోని రూరల్,సెప్టెంబరు 23,ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ ఆదేశాల మేరకు శనివారం మండగిరి-1లో చంద్రబాబు విడుదలకై సంతకాల సేకరణ,పోస్టుకార్డు ఉద్యమం చేపట్టినట్లు మాజీ ఎంపిపి మురళీ,టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ రిక్షా నాగన్న,బాబురావు,నాగేంద్రలు తెలిపారు. చంద్రబాబు విడుదల కావాలని సంతకాల స

టూరిజమ్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత-పచ్చదనం - టూరిజమ్‌శాఖ జిల్లా అధికారి విజయ

కర్నూలుకలెక్టరేట్, సెప్టెంబర్23, ప్రభాతవార్త: సెప్టెంబర్ 27న నిర్వహించబోయే ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 9గంటలకు కర్నూలులోని కేవీఆర్ కళాశాలలోని యువ టూరిజమ్ సభ్యులతో మరియు కాలేజి విద్యార్థులతో జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పర్యాటక కేంద్రమైన కొండారెడ్డి బురుజు దగ్గర పరిశుభ్రత-పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా టూరిజమ్‌శాఖ అధికారిణి పి.విజయ మాట్లాడుతూ ట్రావెల్ ఫర్ లైఫ్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ ప్రతిజ్ఞలో పర్యాటక వన రులను బుద్ధిపూర్వకంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించ డం,ప్రయాణంలో వ్యర్థాలను వీలైనంతవరకు తగ్గించడం,భవిష్యత్ తరాలకు స్థానిక సాంస్కృతిక మరియు వారసత్వాన్ని ్ల పరిరక్షించడం,వన్యప్రాణుల సంరక్షణ,కమ్యూనిటీ ద్వారా నడిచే పర్యాటక సేవలకు మద్దతు ఇస్తామని ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు టూరిజమ్‌శాఖ సభ్యులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేవీఆర్ కాలేజికి సంబంధించిన విజయలక్ష్మి మరియు పర్యాటక సిబ్బంది పాల్గొన్నారు.

తక్షణ బీమా సహాయం పంపిణీ

చాగలమర్రి, సెప్టెంబర్23, ప్రభాతవార్త: చాగలమర్రి పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో కోటగడ్డవీధి 12వ వార్డులో నివాసముంటున్న షేక్ అహమ్మద్ (48)అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు.బాధితుడి కుటుంబానికి వైఎస్సార్ తక్షణ బీమా సహాయం కింద రూ.10వేలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ వైఎస్సార్ బీమా చేసిన వారు సహజ మరణం చెందితే రూ.లక్ష ప్రభుత్వం అందజేస్తుందన్నారు.అందులో భాగంగా తక్షణ సాయంగా రూ.10వేలు మృతుడి భార్య రజియాకు అందజేయడం జరిగిందన్నారు.మిగతా మొత్తాన్ని ప్రభుత్ ం వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు గౌసేబీ,సచివాలయ వెల్ఫేర్ సహాయకురాలు నాగవేణి,వలంటీర్లు షబానా,సిద్దిఖ్ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రకాష్

బనగానపల్లె, సెప్టెంబర్23, ప్రభాతవార్త: పట్టణంలోని స్థానిక బనగాననపల్లెశాఖ గ్రంథాలయాన్ని కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రంథాలయాలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే ప్రకాష్ స్థానిక గ్రంథాల యాధికారి బషీర్ అహమ్మద్‌తో కలిసి గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్ బాషాను కలిసి గ్రంథాలయానికి కట్టవలసిన గ్రంథాలయ పన్ను చెల్లించాల్సిందిగా ఈవోను కోరారు.ఈ మేరకు వారంలోపల గ్రంథాలయ పన్నులను చెల్లిస్తామని ఖలీల్‌బాషా వారికి తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రకాష్ స్థానిక గ్రంథాలయానికి కావాల్సిన వనరులను గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్‌ను అడిగి తెలుసుకున్నారు. మరోమారు తనిఖీకి వచ్చినప్పుడు చుట్టుపక్కల ఉన్న బీడీసీ సెంటర్లను తనిఖీ చేస్తామని ఆయన తెలిపారు.

కర్ణాటక మద్యం కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

ఆదోనిటౌన్, సెప్టెంబర్23, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలోని సిరుగుప్ప క్రాస్ రోడ్డు వద్ద ఆదోని పట్టణానికి చెందిన ఈరన్న అనే వ్యక్తి 240 ఓసీ డీలక్స్ విస్కీ కర్ణాటక మద్యం ప్యాకెట్లు కలిగి ఉండగా, అరెస్టు చేసినట్లు ఆదోని సెబ్ సీఐ హరికృష్ణ శనివారం విలేకరులకు తెలిపారు. అతడిని అరెస్టు చేసి ప్రాపర్టీని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, పీసీలు శ్రీనివాస్, సుధాకర్, ముని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

ఆదోనిలీగల్, సెప్టెంబర్23, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్వకేట్ లలిత, ఆదోని గ్రీనరీ క్లబ్ ప్రెసిడెంట్ హాజరై ఎన్ఎస్ఎస్ వలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ అనేది ఒక చేయూత అని, మన కోసం కాకుండా ఇతరుల కోసం చేసే సేవ అన్నారు. ఆదోని కళాశాల ఎన్ఎస్ఎస్ సహకారంతో పట్టణంలోని బైపాస్ రోడ్డుకి ఇరువైపులా మరియు గోశాలలో 300 మొక్కలు నాటినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, బాలస్వామి, ఎర్రిస్వామి, ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్, వెంకటరామిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

మంత్రాలయం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపిడిఓ మణిమంజరి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గృహ నిర్మాణాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరుచేసి గృహాలను నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి లబ్ధిదారుడు త్వరితగతిన గృహాలను నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్ స హించాలన్నారు.గృహ నిర్మాణాలకు ప్రభుత్వం స్టేజ్‌లను బట్టి బిల్లులు మంజూరు చేస్తుం దన్నారు.ఎవరికైనా బిల్లులు మంజూరు కాకపోతే అలాంటి వారిని గుర్తించి లబ్ధిదారులకు సకాలంలో బిల్లు లు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.కావున లబ్ధిదారులు అధైర్యపడాలి ్ల న అవసరం లేదన్నారు.అంతకుముందు మంత్రాలయంలోని జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను పరిశీలిం చారు. హౌసింగ్ డిఈ లాల్‌కృష్ణయ్య,తహశీల్దార్ చంద్రశేఖర్,పిఆర్ ఏఈ నరసింహులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్‌బీ పోటీలు లక్ష్మాపురం గురుకుల బాలికలు ఎంపిక

పగిడ్యాల, సెప్టంబరు 23,ప్రభాతవార్త : పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్ బాలికలగురుకుల పాఠ శాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్‌బీ పోటీలకు ఎంపికయ్యారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చదువుతున్న ప్రసన్న, జ్యోతి, శృతి, తబిత, సౌమ్య, రాష్ట్రస్థాయి రగ్‌బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్‌వెంకటరమణమ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు లావాణ్య శనివారం సాయంత్రం తెలిపారు. అక్టోబరు 1,2తేదీలలో రాష్ట్రస్థాయి రగ్‌బీ పోటీలలో పాల్గొంటున్ననట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణణ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు లావాణ్య తెలిపారు.

విద్యార్థులకు అర్థమైన రీతిలో బోధనలు సాగాలి



గోనెగండ్ల సెప్టెంబరు 23 ప్రభాతవార్త : ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు అర్థమైన రీతిలో తన బోధనను చేయాలని అప్పుడే విద్యార్థికి అర్థవుతుందని అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ అన్నారు.శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కస్తూరీబా, పాఠశాలను తనిఖీ చేశారు.పాఠశాలలోని గదులను పరిశీలించారు.నాడు నేడు పనుల కింద జరుగుతున్న గదుల నిర్మాణ పనులలో వాడుతున్న ఇటు క,సిమెంట్‌ను పరిశీలించారు.విద్యార్థు సమస్యలను అడిగితెలుసుకున్నారు.బోధన ఎలా సాగుతుంది ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమవుతున్న రీతిలో బోధన చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గాజులదిన్నె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో నాడు నేడు పనులను పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేసేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు.వికలాంగ విద్యార్థులకు బోధన ఎలా సాగుతుందని అడిగి తెలుసుకున్నారు.మధ్యహ్న భోజనంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ పథకం అమలు చేయాలి

పత్తికొండ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఉద్యోగులకు పాత పెన్షన్ పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోవాలని ఫ్యాప్టో నాయకులు నారాయణ,సత్యనారా యణ,రామ మోహన్‌రెడ్డిలు అన్నారు. శనివారం సాయంత్ర ం నాలుగు స్థంబాల కూడలి వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా ప్రవేశపెట్టిన గ్యారెంటీ పెన్షన్ స్కీంను ఉపసంహరించుకోవాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ సౌకర్యం కల్పించకుండ ఉద్యోగ,ఉపాధ్యాయుల మెడపై జీపిఎస్ పేరుతో ఒక కత్తి పెట్టడం చాలా అన్యాయమన్నారు. తక్షణమ పాత పెన్షన్ పథకం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండు రంగారెడ్డి,భాస్కర్,బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్నివిధాలుగా న్యాయం చేస్తాం

కర్నూలు రూరల్,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : రైతులకు అన్నివిధాలుగా న్యాయం చేస్తామని కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని ఉల్చాల గ్రామంలో కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్,మండల తహశీల్దార్ శివరాముడులు రైతులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ హరిప్రసాద్ మాట్లాడుతూ రైతుల సమస్యలు విన్నామని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి సత్వరమే న్యాయం జరిగే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే జాతీయ రహదారికి భూమిని ఇస్తున్న రైతులందరు ప్రభుత్వానికి సహకరించాలని రైతులు,గ్రామస్తులను కోరారు. గుజరాత్ రాష్ట్రంలోని సూరజ్ పట్టణానికి వెళ్లే జాతీయ ప్రధాన రహదారి కోసం ఉల్చాల గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామన్నారు.

షేక్షావలి,షాషావలి దర్గాల హుండీ లెక్కింపు

హొళగుంద,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ షేక్షావలి,షాషావలి తాతల దర్గాల హుండీ లెక్కింపు శనివారం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్(డిఎండబ్ల్యుఓ) నబియా పర్వీన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నబియా పర్వీన్ మాట్లాడుతూ షేక్షావలి,షాషావలి దర్గాల హుండీ లెక్కింపు ఈ ఏడాది జూన్ 24నుండి సెప్టెంబరు 23వ తేదీ శనివారం వరకు హుండీ లెక్కింపు జరుగగా రూ.9లక్షల5వేలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గతంలో కంటే ఈసారి ఆదాయం పెరిగిందని ఆమె తెలిపారు. షేక్షావలి,షాషావలి దర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. అలాగే దర్గాకు వచ్చే భక్తులకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రత్యేకంగా మహిళలకు మరుగుదొడ్లు, స్నానపు గదులు,తాగునీరు,విశ్రాంతి గదులు,సిసిరోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర మైనార్టీ అధికారులకు ప్రతిపాదనలు పంపి దర్గాకు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గతంలో అధిక ధరల వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని ప్రస్తుతం దర్గా ఈఓగా అబ్దుల్ రహిమాన్‌ను నియమించడం వల్ల చాలా వరకు భక్తులకు న్యాయం జరుగుతుందన్నారు. ఏమైన సమస్యలుంటే చరవాణి ద్వారా తన దృష్టికి తీసుకురావాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని వక్ఫ్‌బోర్డు ఇంచార్జ్ అల్తాఫ్ హుస్సేన్,వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్,ఎగ్జిక్యుటివ్ ఆడిటర్ నంద్యాల ఇమ్రాన్,ఈఓ అబ్దుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

హాలహర్వి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : మండలంలోని ఆయా గ్రామాల్లో జగనన్న కాలనీలో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్దలింగమూర్తి అన్నారు. శనివారం మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1500జగనన్న ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. అందులో ఇప్పటివరకు 630ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. గృహ నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కావున ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇంటి నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నిర్దేశించిన సమయంలో గృహనిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిల్లులు మంజూరు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగదని లబ్ధిదారులు గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. ఆయనవెంట స్పెషల్ ఆఫీసర్ రామాంజనేయులు,ఎంపిడిఓ ఆంటోని,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వున్నారు.

దళితుల సమస్యల పట్ల రాజకీయ పార్టీల ద్వంద వైఖరి

దేవనకొండ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : దళితుల పట్ల,దళితుల సమస్యల పట్ల బూర్జువా రాజకీయ పార్టీలు ద్వంద వైఖరితో ఉన్నాయని కచ్చితత్వంతో దళితులపై జరుగుతున్న అరాచకాలను ఖండించాలని అలాంటి పార్టీలకే దళితులు అండగా ఉంటారని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్‌లు పేర్కొన్నారు. శనివారం దళితుల సంరక్షణయాత్రలో భాగంగా దేవనకొండకు జీపుజాత విచ్చేసిన సందర్భంగా స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అశోక్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం అంతటికి అవసరమైన పనులు చేస్తూ ఊరవతలి బతుకులుగా జీవిస్తున్న దళితుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దళిత రక్షణ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ చట్టం అండగా ఉన్నా 41సిఆర్‌పిసి పేరుతో నీరుగారుస్తున్నారన్నారు. దళిత వృత్తులు రోజురోజుకి అడుగంటుతూ బతుకు కోసం పోరాడుతున్న పరిస్థితి ఉందన్నారు. వీటికి తోడు దళితులపై ఎక్కడో ఒక చోట కులవివక్ష,దాడులు,భూ ఆక్రమణ,లైంగిక వేధింపులు,హత్యలు,అత్యాచారాలు పెద్దఎత్తున జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక ప్రగతి,ఆత్మ గౌరవం కోసం 2ఎకరాల భూమి ఇవ్వాలని,ప్రైవేటు రంగంలోనూ,ప్రమోషన్లలోను రిజర్వే షన్లు కల్పించాలన్నారు. ఈ డిమాండ్లపై ఆయా రాజకీయ పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలియజే యాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈనెల 29న విజయవాడలో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్,వ్యకాస జిల్లా నాయకులు కరుణకర్,రమేష్,విజయమ్మ, సురేంద్ర,మండల ఉపాధ్యక్షులు యూసుఫ్‌భాష,మండల అధ్యక్షులు నాగేష్,పాండు,రాయుడు, బలరాముడు,బండ్లయ్య,మహేంద్ర,రాముడు తదితరులు పాల్గొన్నారు.

29న మండల సర్వసభ్య సమావేషము

కోవెలకుంట్ల,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : ఈ నెల 29వ తేదిన కోవెలకుంట్ల మండల సర్వసభ్య సమావేషము యంపిపి భీమిరెడ్డి రమాదేవి అద్యక్షతన నిర్వహించడము జరుగుతుందని యంపిడిఓ చెప్పారు. ఈ సమావేషము ఉదయం 11గంటలకు నిర్వహిస్తునట్లు అమె చెప్పారు.కావున మండలంలోని అన్ని శాఖల అదికారులు, సర్పంచులు యంపిటిసి హాజరు కావాలని అమె కోరారు.

అరోమా టీ పాయింట్‌లో ఆహారభద్రత అధికారుల తనిఖీలు

బేతంచెర్ల,సెప్టెంబర్23,ప్రభాతవార్త: పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో ఉన్న అరోమా టీ పాయింట్‌లో నంద్యాల జిల్లా ఆహార భద్రత అధికారులు షేక్ ఖాసీంవలి,ఓ.వెంకటరాముడులు శనివారం తనిఖీలు నిర్వహించారు.పట్టణానికి చెందిన హనుమంతరెడ్డి ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు.హోటల్‌లో శుభ్రతను పాటించాలని అలాగే పరిసరాలను సైతం శుభ్రంగా ఉంచుతూ వేడి నీళ్లతో టీ కోసం వాడే పాత్రలను శుభ్రపరచాలని సూచించినట్లు ఆహారభద్రత అధికారి తెలిపారు.అలాగే టీ ఆకు శాంపిల్స్,షుగర్ శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపనున్నట్లు వారు తెలిపారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

ఆస్పరి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : జిల్లాలో ఉన్న దళితుల సమస్యలను పరిష్కరించాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస) జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబులు డిమాండ్ చేశారు. దళితుల రక్షణయాత్రను వ్యకాస,కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా జీపుజాత శనివారం ఆస్పరి మండలానికి చేరుకుంది. ఈ జీపు జాతకు వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టాలన్నారు. ఎస్‌సి,ఎస్‌టి కార్పొరేషన్ నిధులను దళితులకు ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి దళిత కుటుంబానికి 2ఎకరాల భూమి ఇచ్చి ఇంటిస్థలాలు ఇవ్వాలన్నారు. దళిత కాలనీలో తక్షణమే సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఉపాధి కూలీల కుటుంబానికి 200రోజులు పనిదినాలు కల్పించి రోజువారి వేతనం రూ.600లు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై ఈ నెల 29న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జీపుజాతలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, కర్ణాకర్,రాష్ట్ర నాయకురాలు విజయమ్మ,రైతుసంఘం అధ్యక్ష,కార్యదర్శులు మధురెడ్డి, రంగస్వామి,ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IIవ రోజు కొనసాగిన టిడిపి రిలే నిరాహార దీక్షలు

నందికొట్కూరు,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు 11వ రోజు రిలే నిరాహారదీక్షలు కొనసాగించారు. శనివారం పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద జిల్లా స్థాయి నాయకులు మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబుకు వస్తున్న ప్రజాధరణ చూచి సి.యం.జగన్ భయపడి అక్రమ కేసులు పెట్టించాడని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, ఐటిడిపి మురుజావలి, పట్టణ కన్వీనర్ బాస్కర్‌రెడ్డి, జాకీర్‌హుశ్నేన్, షకీల్‌అహ్మద్, ఇనయతుల్లా, లక్ష్మికాంత్‌రెడ్డి, కళాకర్, ఖలీలుల్లాబేగ్, జయాకర్, రాజన్న, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టానికి రాష్ట్ర ప్రభుత్వమే తూట్లు పొడుస్తుంది

:- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

ఆలూరు,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : విద్యాహక్కు చట్టానికి రాష్ట్ర ప్రభుత్వమే తూట్లు పొడిచిందని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాలులో ఎస్ఎఫ్ఐ 46వ ప్లీనరీ సమావేశాల్లో భాగంగా విద్యావ్యవస్థ-విద్యార్థులపై ప్రభావం అనే అంశంపై రాష్ట్ర సదస్సును జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్‌లు హాజరై మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్యావిధానంలో సంస్కరణ పేరుతో జాతీయ నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ విద్యను దూరం చేసి ప్రైవేటుపరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన 25ఏళ్లగా దేశంలో అమలు చేస్తున్న విద్యావిధానాలతో విద్య పట్ల ప్రభుత్వాలు సామాజికభాద్యత నుంచి నెమ్మదిగా తప్పుకోవడం విద్య ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ జరిగిందన్నారు. ఇప్పుడుఎన్ఈపిని అమలు చేయడం ద్వారా మత తత్వం జోడించి విద్యను ప్రమాదంలోకి నెట్టడంతో పాటు విద్యలో అసమానతలు పెరుగుతూ పేదల చదువులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం ఎన్ఇపిలో ఉన్న అంశాలన్నింటినీ వేగంగా అమలు చేస్తుందన్నారు. గత ఏడాదిలో ప్రారంభమైన ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాల నుంచి ఒక్కొక్క అంశాన్ని పరిశీలిస్తే పబ్లిక్,ప్రైవేటు భాగస్వామ్యం, డిజిటల్ భోదన,వర్క్ సర్దుబాటు,ఒకే మీడియం కు పరిమితం చేయడంతో పాటు రేషనలైజేషన్ పేరుతో వేలాది పాఠశాలలు మూసి వేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ ఎన్ఇపిని అమలు చేస్తుందన్నారు. డిజిటల్ క్లాస్ రూంల పేరిట ఉపాధ్యాయుల అవసరం లేకుండా తరగతుల నిర్వాహణ ఎన్ఇపిలో ప్రధాన భూమిక పోషించనుందన్నారు. దేశమంతా ఒకే పరీక్ష విధానాన్ని ప్రాథమిక పాఠశాల స్థాయిలో కూడా అమలు చేయనుందని తెలిపారు. గడిచిన విద్యాసంవత్సరంలో ఎన్ఇపిలో భాగంగా విలీన ప్రక్రియ గందరగోళ పరిస్థితుల కారణంగా 3లక్షల50వేల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 37వేల ప్రాథమిక పాఠశాలల నుంచి 3,4,5 తరగతుల విద్యార్థులను 1కి.మీల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలలకు తరలించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సబ్జెక్టులు,తరగతులకు ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో ఉండాలని,టీచర్లకు విద్యాభోదనకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాఠశాలలు విలీనం కావడంతో లక్షలాది మంది గ్రామీణులు తమ పిల్లలను నాయనమ్మ,అమ్మమ్మల వద్ద వదిలిపెట్టి వ్యవసాయం,భవన నిర్మాణం కోసం వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప,ఉపాధ్యక్షులు శీను,సాయి,సహాయ కార్యదర్శులు అమర్,రవి,పోతురాజు,మండల కార్యదర్శి లక్ష్మినారాయణ,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మైనా,గోవర్ధన్,వినోద్,గిరి,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

చంద్రన్న కోసం ప్రాణాలు అర్పిస్తాం....సైకో ప్రభుత్వం పోవాలి

-మాజీ ఎమ్మెల్యే,మాజీ మంత్రి

నంద్యాల విద్య, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః ఎలాంటి అధారాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి రాష్ట్రంలోనే కాకుండా దేశంలోను, ప్రపంచంలోను ఆయనకు వసు ్నన్న మద్దతును మూసి జగన్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆయనను వెంటనే విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్, మాజీ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ , రాష్ట్రటిడిపి ప్రధాన కార్యదర్శి జిల్లెల శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా 11వ రోజు రిలేనిరాహారదీక్షలను చేపట్టారు. దళిత సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందరర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కోర్టులోబయటకు వస ్తారని ఆశతో ఉన్నామని జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థలను మేనేజ్‌చేసి చంద్రబాబును ఇబ్బంది పెట్టాలని కక్షపూరితంగా ఆయనను బయటకు రాకుండా చేస్తున్నారని అందరు భావిస్తున్నారు. చంద్రబాబును ఎంత ఇబ్బంది పెడితే ప్రజలు బయట అంత సపోర్టుగా నిలబడి వారి కుటుంబానికి ధైర్యంగా ఉంటామని పేర్కొన్నారు. ఎన్ని కుట్రలు పడినా టిడిపి నాయకులు, కార్యకర్తలు లొంగుతారని భావించడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. ఎన్‌ఎండి ఫరూక్, మల్లెల రాజశేఖర్‌గౌడ్, భూమా బ్రహ్మానందరెడ్డిలు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎటువంటి కుంభకోణం లేదని అప్పటి ఆర్థిక ముఖ్యకార్యదర్శి పివి రమేష్ చెప్పినా ప్రభుత్వం కావాలనే చంద్రబాబును ఇబ్బంది పెడుతుందని వారు పేర్కొన్నారు. దీక్షలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దికేర కైలాస్, 1వ వార్డు కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున, 21వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి, ఎస్సీమహిళా కార్యదర్శి గుర్రం లక్ష్మీ, బ్యాంకు తిమ్మయ్య, బాల తిమ్మయ్య, జయప్రకాష్, బాలమద్దిలేటి, సిఎం రమణ, మధు, గురుప్రసాద్, శేఖర్‌తో పాటు నంద్యాల, గోస్పాడు, చుట్టుపక్కల గ్రామాల దళిత సామాజికవర్గాల నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం భూమా బ్రహ్మానందరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి భూమి చేసిన ఎమ్మెల్యే

కోడుమూరు,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ః పట్టణంలోని మాల వీధిలో శనివారం రూ.1 కోటి 40 లక్షల రూపాయల వ్యయంతో రక్షిత మంచి నీటి పథకం నిర్మాణం పనులకు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కాలనీల్లో తాగు నీటి సమస్య ఉందని ఇక్కడి ప్రజలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ మేరకు తాను జల జీవన్ మిషన్ కి ంద నిధులను మంజూరు చేయించానన్నారు. ఈ కాలనీ వాసులకు సరపడే విధంగా 90 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ ట్యాంకు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జు లాయర్ ప్రభాకర్,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ భీమేశ్వరరెడ్డి,వైకాపా నాయకులు అద్దుగుల రాజశేఖరరెడ్డి,ప్రతాప్‌రెడ్డి,దయాకర్ మాదిగ,ఏకాం బరం,వెంకటేశ్వర్లు, కౌలుట్ల,విజయకుమార్,మల్లేష్,సుంకన్న,అయ్యప్ప,రామగిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పదస్థితిలో మహిళ మృతదేహం లభ్యం

జేతంచెర్ల, సెప్టెంబర్23, ప్రభాతవార్త: పట్టణంలోని రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం అనుమానస్పదస్థితిలో పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే స్వీపర్ మంటి తిరుపతమ్మ(53) మృతదేహం లభ్యమైంది. మండల పరిధిలోని రుద్రవరం గ్రామానికి చెందిన మంటి తిరుపతమ్మ గత కొన్నేళ్లుగా పోలీస్‌స్టేషన్‌లో స్వీపర్‌గా పనిచేసుకుంటూ రాత్రి వేళల్లో సమీపంలో ఉన్న రైల్వేస్టేషన్‌లో తలదాచుకుంటుండేది. ఈ మహిళ మృతదేహం గాయాలకు గురై కనిపించడంతో రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్నవారు అవాక్కయ్యారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ శివశంకర్ నాయక్ సంఘటనస్థలాన్ని పరిశీలించి ఆధారాల సేకరణ కోసం నంద ్యాల నుండి క్లూస్‌టీమ్,డాగ్ స్క్వాడ్‌చే దర్యాప్తు చేయించడం జరిగింది. తిరుపతమ్మకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. వారిలో రెండవ కుమార్తె అయిన మహేశ్వరమ్మ తమ తల్లిని హత్య చేశారని ఫిర్యాదు చేయడంతో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని పోలీసులు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్

చాగలమర్రి,సెప్టెంబర్23,ప్రభాతవార్త: ఎర్రచందనం స్మగ్లర్ మూడే నరసింహనాయక్‌ను అదుపులోకి తీసుకున్నట్లు డీవనిపెంట సెక్షన్ ఫారెస్టర్ పెద్దన్న తెలిపారు. శనివారం ఆయన స్థానిక ఫారెస్ట్ కార్యాలయం వద్ద నిందితుడిని విలేకరుల సమావేశంలో చూపిస్తు జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్,రుద్రవరం రేంజర్ శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని ఓజీతాండాకు చెందిన మూడే నరసింహనాయక్‌ను అరెస్ట్ చేశామన్నారు.ఇతను గతంలో ఎఫ్‌వో నంబర్ 60/2019-20 ఆర్ఎఫ్ కేసుకు సంబంధించి ఏ2 ముద్దాయిగా ఉన్నారన్నారు.శుక్రవారం అతన్ని ఓజీతాండాలో అరెస్ట్‌చేసి తిరుపతి ఆర్ఎస్ స్పెషల్ కోర్టు నందు హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.వీరి వెంట మొబైల్ పార్టీ డీఆర్వో ఎస్.నాగేంద్రనాయక్,డీవనిపెంట సెక్షన్ సిబ్బంది,ఎస్ఎస్‌వో సుభాష్,ఎఫ్‌బీవో ఎం.మదన్‌గోపాల్,ఎఫ్‌బీవో బి.నాగేష్,ప్రొటెక్షన్ వాచర్లు ఉన్నారు.

నారాయణ కళాశాలలో ప్రైజర్స్ డే సెలబ్రేషన్స్

కర్నూలు విద్య, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః కర్నూలు నారాయణ కెఎన్‌ఎల్-ఐసి బ్రాంచికి చెందిన విద్యార్థులు తనిష్ ఫంక్షన్‌హాల్ వెంకటరమణ కాలనీ నందు వార్షి కోత్సవం చాల వైభవంగా నిర్వహింమకున్నారు. ఈసం దర్భంగా కర్నూలు నారాయణ కళాశాల కోర్ డీన్ శ్రీ పి లింగేశ్వర్‌రెడ్డి గౌరవ అతిథిగా విచ్చేసి విద్యార్థులు విద్య తో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రద్ధచూపి అన్నిరం గాల్లో ఉత్తీర్ణత కనబరచాలని ప్రొత్సహించారు. జెఈఈ మెయిన్, టిఎస్ ఎంసెట్, ఈఏపిసెట్, జేఈఈ అడ్వా న్స్‌డు-2023లో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను అభినందించారు. ఐఐటి, ఎన్ఐటి,ఐఐఐటి కళాశాల ల్లో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా కళాశాల డీన్ సి నరసింహారావు, ప్రిన్సిపాల్ విజయమోహన్, డిజిఎం టి గోవర్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఓంకారసిద్దేశ్వరస్వామి హుండి లెక్కింపు

బండిఆత్మకూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః మండల పరిధిలోని ఓంకార క్షే త్రంలో ఏర్పాటు చేసిన శాశ్వత హుండిని ఆలయ ఇఒ నాగప్రసాద్, చైర్మన్ విశ్వనాద్‌రెడ్డి అధ్వర ్యలో హుండి లెకి ్కంచారు. ఈసందర ్భంగా ఈఒ, చైర్మన్ మాట్లాడుతూ ఈఏడాది 7 నెలల నుంచి భక్తులు వేసిన కానుకలు, నగదు లెక్కించడం జరిగిందన్నారు. రూ.3,21,063లు ఆదాయం వచ్చిందని వారు వివరించారు. హుండి లెక్కింపులో నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి శశికుమార్, కమిటీ సభ్యులు తిరుమల శ్రీబాలాజీ సేవా సమితి సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవు

బండిఆత్మకూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః మండలంలోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని ఎంపిడిఒ వాసుదేవగుప్తా హెచ్చరించారు. శనివారం మండలంలోని సంతజూటూరు, కడమలకాల్వ,శింగవరం సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయ అన్‌లైన్ హాజరును ఆయన తనిఖీ చేశారు. ఇందులో సంతజూటూరు కార్యదర్శి చౌదయ్య సచివాలయానికి అలస్యంగా వచ్చారని సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకుంటమాని హెచ్చరించారు. కడమల కాల్వ కార ్యదర్శి రామగోపాల్‌రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకే ఇంటికి వెళ్లారని ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగవరం ఎఎన్ఎం బాలవుశేనమ్మ సచివాలయానికి 45 నిమిషాలు అలస్యంగా వచ్చారని ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగైతే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపిడిఒ హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి సమయ పాలన పాటించి ప్రజాసమస్యలు పరిష్కరించేవిధంగా ఉండాలని సూచించారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్

నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః నంద్యాల పట్టణం వైయస్ఆర్ నగర్‌లో నూతనంగా నిర్మించబడుతున్న పట్టణ ఆరోగ్యకేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా బేగం అకస్మికంగా తనిఖీ చేసి సూచనలు ఇచ్చారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ అర్బన్ హెల్త్‌సెంటర్‌లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కాంట్రాక్లర్‌కు అదేశాలు ఇచ్చారు. టేబుల్స్, ఫర్నిచర్స్ ఏర్పాటు చేయాలని ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని వీలైనంత తర్వగా పనులు పూర్తిచేయాలన్నారు. ఆమె వెంట 38వ వార్డు కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇంచార్జీ టివి రమణ, 16వ వార్డు కౌన్సిలర్ విజయభాస్కర్, హాస్పటల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే

గూడూరు,సెప్టెంబర్ 23, ప్రభాత వార్త ః మండలంలోని గూడూరు, మునగాల,పెంచికలపాడు గ్రామాల ల్లో శనివారం వివిధ అభివృద్ధి పను లకు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ భూమి పూజలు చేశారు. గూడూరు పట్టణంలో జనజీ వన్ మిషన్ కింద రూ.1కోటి 70 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు ,పెంచికలపాడు గ్రామంలో కూడా రూ. 47 లక్షల70 వేల తో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణాలకు భూమి పూజలు చేశారు. అదే విధంగా మునగాల గ్రామంలో 61 లక్షల 70 వేల రూపాయల వ్యయంతో మంచి నీటి పథకం, 5 లక్షల రూపాయలతో సి.సి రోడ్డు నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఈ నిధులతోనే ఇంటింటికి కొళాయి కనెక్షన్లు వేసేందుకు పనులు చేపట్టనున్నారు. పెంచికలపాడులో కూడా ఇంటింటికి కొళాయి కనెక్షన్ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలల్లో మంచి నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రహదారుల సమస్యలు లేకుండా రోడ్ల నిర్మాణాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర పంచాయితీ వైస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,మునగాల సర్పంచ్ గోపాల్,ఎంపిటీసీ సువార్తమ్మ, వార్డు సభ్యులు గోవర్ధన్‌రెడ్డి,వైకాపా నాయకులు రామాంజినేయులు,నరసింహారెడ్డి, మద్దిలేటి,కౌన్సిలర్లు డ్రైవర్ మద్దిలేటి,నందకిశోర్,టీచర్ కిశోర్,ఆర్‌డబ్ల్యుఎస్ డి.ఇ ఏడుకొండలు,ఎ.ఇ సనా తదితరులు పాల్గొన్నారు.

అయ్యా ముఖ్యమంత్రి గారు... జిపిఎస్‌తో వెన్నుపాటు వద్దయ్య....

నంద్యాల విద్య, సెప్టెంబరు 23, ప్రభా తవార్తః ముఖ్యమంత్రి ఉద్యోగులు, ఉపాధ్యా యులతో జిపిఎస్ పెట్టి వారి జీవితాలతో అడుకోవద్దయ్య అంటూ ప్యాప్టో సంఘాల అధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రమైన నం ద్యాల్లో తాలూక ఆఫీసు వద్ద నిరసన కార్యక్ర మాని ్న వ్యక్తం చేశారు. ప్యాప్టో నాయకులు చంద్రశేఖర్, గోపాలకృష్ణ, మౌలాలి, రామ చంద్రారెడ్డి, శ్రీనివాసులు, వీరేష్‌రెడ్డి, పుల్ల య్య, జమాష్, అనిఫ్, ప్రసాద్, రామనరసింహా, రంగనాయకులు, ఈశ్వర్‌రెడ్డితో పాటు పలు సంఘాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్ ్లాడుతూ ఈనాటి ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నసమయంలో ఎన్నికల వాగ్దానంలో సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్ ఇస్తానని హామి ఇచ్చాడని ఆ హామి మేరకు ఒపిఎస్ ఇవ్వకుండా ఉద్యోగ ఉపాధ్యాయులకు గ్యారెంటి పెన్షన్ స్కీం (జిపిఎస్) పథకాన్ని ఇచ్చి ఉద్యోగుల, ఉపాధ్యాయులకు వెన్నుపోటు పొడవద్దయ్య అంటూ కోరారు. ఇచ్చిన హామిని మరిచి నాలుగున్నర సంవత ్సరాల అధికారం తరువాత ఇప్పుడు జిపిఎస్ అనే కొత్తపాట పాడడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 25న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామని జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరు తప్పక హాజరు కావాలని వారు కోరారు.

తెదేపా అధినేత చంద్రబాబు విడుదలయ్యేంతవరకు పోరాటం..ఆగదు..!

ఆలూరు,సెప్టెంబరు 23,ప్రభాతవార్త : తెదేపా అధినేత చంద్రబాబు విడుదలయ్యేంతవరకు పోరాటం..ఆగదని..ఆలూరు తెదేపా ఇంచార్ ్జ కోట్ల సుజాతమ్మ అన్నారు. శనివారం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో 13వ రోజు యాదవ సంఘం నాయకులు మాజీ ఎంపిపి కృష్ణయాదవ్,మండల కన్వినర్ అశోక్ యాదవ్,అంజినయ్య యాదవ్,రామ్‌నాథ్‌యాదవ్,చెన్నప్ప,యాదవ సంఘం సాధికారిత కన్వినర్ ముద్దటమాగి తిమ్మారెడ్డి యాదవ్,సుదర్శన్,మాజీ సర్పంచ్ రామకృష్ణయ్య,ఈరప్పలు నిర్వహించిన రిలే దీక్షలో తెదేపా నాయకులు అర్ధనగ్న ప్రదర్శనతో పాటు కళ్లకు గంతలు కట్టుకుని తమ నిరసన తెలిపారు. ఈ సమావేశంలో కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయలేదని చెబుతున్నా సిఐడి అధికారులు వైకాపా ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల మందికి ఐటి ఉద్యోగాలు కల్పించారని దేశంలో మొత్తం ఉద్యోగులు పెద్దఎత్తున తమ నిరసన చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాముయాదవ్,యంకన్న,సర్పంచ్ ఆంజనేయులు,గోపాల్,మనోహర్,రాఘవేంద్ర యాదవ్,జలందర్ ,నరసప్ప, లింగప్ప,రంగస్వామి,మహేష్,తెదేపా నాయకులు నారాయణరెడ్డి,దేవేంద్ర, భాస్కర్,శేఖర్, కొమ్ము రామాంజనేయులు,అంజి తదితరులున్నారు.

మైపర్‌లో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే సెలెబ్రేషన్స్

కర్నూలు విద్య, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః కర్ ్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మదర్‌థెరిసా ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే సెలెబ్రేషన్స్ జరిగాయి. ఈసందర ్భంగా ఏ క్యాంపు నందు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటే కార్య క్రమాన్ని విద్యార్థులు చేశారు. ఈమొత్తం కార్యక్రమం మైపర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్వర ్యంలో చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వల్ల సొసైటికి సేవ చేయవచ్చని మెయిన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ యొక్క ఉద్దేశ్యం సొసైటికి ఉపయోగకరమైన కార్యక్రమాలు ముందు ముందు చాల చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డా.జయ రవికుమార్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ అండ్ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.కాసర్ల సురేష్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఐదవ స్నాతకోత్సవం

కర్నూలు విద్య, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః ఐఐటిడిఎం కర్నూలు యొక్క ఐదవ స్నాతకో త్సవం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ప్రస్తుత ఐఐటి హైదరాబాద్ చైర్మన్ మరియు సెయింట్ సంస్థ వ్యవస్థాపకులు, ఇంజనీరింగ్ రంగ నిపుణులైన డా.బిఆర్ ్ ్